క్లుప్తంగా

చేపల చిరు వ్యాపారులకు రాయితీపై బైక్‌లు



మత్స్యకార సంఘ సభ్యులకు ద్విచక్ర వాహనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: వినియోగదారులకు తక్కువ ధరలకే నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలోని కోరుమామిడి, రావిమెట్ల మత్స్య సహకార సంఘాల సభ్యులకు చేపల వ్యాపార నిమిత్తం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన (పీఎంఎంఎస్‌వై)లో భాగంగా రాయితీపై ఐస్ బాక్స్‌లతో కూడిన ద్విచక్ర వాహనాలను ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడి చేతుల మీదుగా గురువారం అందజేశారు. నిడదవోలులోని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య, మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ కృష్ణవేణి, సచివాలయ అసిస్టెంట్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌సీ ఈశ్వరరావు మృతదేహానికి అంత్యక్రియలు



ఈశ్వరరావు పార్థివ దేహాన్ని కొవ్వూరు రుద్రభూమికి తీసుకువెళుతున్న పోలీసులు

దేవరపల్లి: అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో బుధవారం సాయంత్రం మృతి చెందిన దేవరపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరరావు పార్థివదేహాన్ని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది గురువారం దేవరపల్లిలో సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన కటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఈశ్వరరావు పార్థివ దేహానికి పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. దేవరపల్లిలోని ఈశ్వరరావు ఇంటి నుంచి కొవ్వూరుకు ఊరేగింపుగా తీసుకుని వెళ్లి గోదావరి గట్టున గల శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిపారు. కొవ్వూరు డీఎస్పీ వర్మ, దేవరపల్లి సీఐ అనసూరి శ్రీనివాసరావు, దేవరపల్లి ఎస్సై కె. శ్రీహరిరావు, పలువురు పోలీసు అధికారులు ఈశ్వరరావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన కార్పొరేషన్ డైరెక్టర్ మంగాదేవి

ఉండ్రాజవరం: రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్లు, డైరెక్టర్లు పదవీ కాలాన్ని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర కుర్ని కరికాల భక్త కార్పొరేషన్ డైరెక్టర్‌గా రెండోసారి నియమితులైన కరెళ్ల మంగాదేవి గురువారం నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాసనాయుడిని నిడదవోలులోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. మంగాదేవి, ఆమె భర్త శ్రీనివాసులను ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు.

పేదలకు నూతన వస్త్రాల పంపిణీ



వెలగదుర్రులో వస్త్రాలతో వృద్ధ మహిళలు

ఉండ్రాజవరం: మండలంలోని వెలగదుర్రు గ్రామంలోని డాక్టర్ ఎంఏఎస్ రాజు చారిటబుల్ ట్రస్ట్ భవనం వద్ద గురువారం 350 మంది పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఆ చారిటబుల్ ట్రస్టు అధినేత ముదునూరి వెంకట సత్యనారాయణరాజు పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ ముదునూరి నారాయణరాజు సెక్రటరీ పెన్మత్స శ్రీనివాసరాజు, మురళీ కృష్ణంరాజు, రవీంద్రరాజు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా సతీష్



గోపాలపురం: మండలంలోని వాదాలకుంట పంచాయతీ పరిధిలోని వెదుళ్లకుంట గ్రామానికి చెందిన జేష్ట సతీష్‌బాబును మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ కో-ఆర్డినేటర్‌గా రాష్ట్ర పార్టీ నియమించినట్టు సతీష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మ నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు.

రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం

- రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత
- ఘనంగా భారత గణతంత్ర వేడుకలు
- రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



కొవ్వూరులోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన హోం మంత్రి తానేటి వనిత



నిడదవోలులో స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడి నివాళి



గోపాలపురంలో ఉత్తమ వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ దుర్గారావు



తాళ్లపూడిలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

కొవ్వూరు: ఎన్నో దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి రూపొందించిన లిఖిత పూర్వక భారత రాజ్యాంగం అతి పెద్దదని హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. భారత గణతంత్ర వేడుకలను గురువారం పట్టణాలు, పల్లెలు, విద్యాలయాలు, కార్యాలయాలు అనే బేధం లేకుండా అన్నిచోట్లా ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడింది. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో మంత్రి వనిత జాతీయ జెండా ఎగుర వేసి, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికీ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను, హక్కులను, విధులను అందించిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మునిసిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి, వైస్ చైర్‌పర్సన్ గండ్రోతు అంజనీదేవి, వైఎస్సార్ సీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, మండల, పట్టణ శాఖల గౌరవాధ్యక్షులు గన్నమని వెంకటరాజు(రాజు), నగళ్లపాటి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, పార్టీ చాగల్లు మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు మునిసిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ బి.శ్రీకాంత్ జాతీయ జెండా ఎగుర వేశారు. చైర్‌పర్సన్ భావన రత్నకుమారి, వైస్ చైర్‌పర్సన్ గండ్రోతు అంజనీదేవి, పలువురు కౌన్సిలర్లు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో కె.ప్రసన్నకుమార్ జాతీయ జెండా ఎగుర వేశారు. ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మిలతో పాటు పలువురు ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో కేఆర్‌సీ తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ వర్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

నిడదవోలు రూరల్: మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ అందరూ ఐక్యంగా మెలగడం ద్వారా సమగ్ర సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జి. శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, వ్యాపార సంస్థల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మహాత్మ గాంధీ, అంబేడ్కర్, దేశ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య, ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. సమిశ్రగూడెం మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీపీ భాగ్య లక్ష్మి, జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, ఎంపీడీఓ టి.మూర్తిబాబు, సమిశ్రగూడెం హైస్కూల్ వద్ద సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై షేక్ సుభానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజ్జేశ్వరంలో సర్పంచ్ తిక్కా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

దేవరపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహాత్మా గాంధీ, అంబేడ్కర్ చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామ సచివాలయాల వద్ద కార్యదర్శులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీడీఓ ఉమామహేశ్వరశర్మ, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు, అధికారులు, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజని, వివిధ శాఖల అధికారులు, వివిధ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ, పోలీస్‌స్టేషన్ వద్ద ఏఎస్సై రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు.

తాళ్లపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వైస్ ఎంపీపీ కనకం, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాధిక, కార్యాలయ సిబ్బంది జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ వద్ద ఎస్సై వెంకటరమణ వివిధ గ్రామాలు, గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు. వేగేశ్వరపురంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంఈవో వివేకానంద పాల్గొన్నారు.

చాగల్లు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మట్టా వీరాస్వామి, ఎంపీడీవో బి.రాంప్రసాద్, ఎంపీటీసీ సభ్యుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్లు ఆనంద్, కె.నిరంజన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఊనగట్ల సొసైటీ వద్ద సొసైటీ అధ్యక్షుడు అత్కూరి దొరయ్య పతాకవిష్కరణ చేశారు.చాగల్లు, బ్రాహ్మణగూడెం, చిక్కాల, చంద్రవరం, ఊనగట్ల, దారవరం, మీనానగరం, ఎస్ ముప్పవరం, చంద్రవరం, గౌరిపల్లి తదితర గ్రామ సచివాలయాల కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

నల్లజర్ల: అనంతపల్లి జెడ్పీ హైస్కూల్ వద్ద హెచ్‌ఎం రామారావు పతాకావిష్కరణ చేయగా, ఎంపీపీ బంక జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ, బంక అప్పారావు, విద్యా కమిటీ చైర్మన్ కొయ్యాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నల్లజర్లలో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ పల్లి జ్యోతి, మద్దిపాటి ప్రసాద్, పల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.వివిధ గ్రామాల సచివాలయాలు, పాఠశాలల వద్ద పతాకావిష్కరణలు జరిగాయి.

గోపాలపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు చేసిన 50 మంది ఉద్యోగులకు ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ ప్రశంసాపత్రాలు అందజేశారు.తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహాత్మాగాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఏఎంసీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయాల వద్ద జాతీయ జెండాను నేతలు ఎగుర వేసారు. ఎంపీడీఓ శ్రీదేవి, సొసైటీ చైర్మన్ కూసం రామమోహన్‌రెడ్డి, ప్రభుత్వ కళాశాల చైర్మన్ వెలగా శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, ఈఓపీఆర్డీ ముత్యం వీరాస్వామి నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి.కనకరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రామారావు, మండలంలో 19 గ్రామ సచివాలయాల వద్ద ఆయా సర్పంచులు, కార్యదర్శులు జాతీయ జెండాను అవిష్కరించారు. వేలివెన్ను హైస్కూల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య పాల్గొన్నారు. చిట్టూరి వెంకటరామన్న మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన ఈ పాఠశాల విద్యార్థులకు రూ.11 వేల నగదు బహుమతులను సొసైటీ ఉపాధ్యక్షుడు చిట్టూరి సుబ్బారాయుడు చేతులమీదుగా అందజేశారు. సూర్యారావుపాలెం హైస్కూల్లోనూ రిపబ్లిక్ వేడుకలు నిర్వహించారు.

పేరు మార్పు

ఐండి దుర్గ(కొత్తపేరు), గతంలో పిలిచేపేరు ఐండి దుర్గాదేవి (పాతపేరు), నివాసం : 2-68, పెరవలి, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా, ఆం॥ప్ర॥, అనునేను నా యొక్క పేరును ఐండి దుర్గ గా మార్చుకొన్నాను. ఇక నుండి అన్ని వ్యవహారాలలో నాయొక్క పేరు ఐండి దుర్గ గా వ్యవహరించగలరు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన ఫలితాలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- సచివాలయ, పాఠశాల అదనపు భవనాల ప్రారంభం
- పెరవలి లేఅవుట్‌లో 239 మందికి పట్టాల పంపిణీ



పెరవలి జగనన్న లే అవుట్‌లో పేదలకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ఆశించిన దాని కంటే మెరుగైన ఫలితాలు ఇస్తోందని నిడదవోలు ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు అన్నారు. పెరవలిలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, అలాగే రూ.47.70 లక్షల వ్యయంతో పెరవలి ఉన్నత పాఠశాల్లో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో 60కి పైగా సచివాలయ భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. వాటిలో కొన్నింటిని ఇంకా ప్రారంభించవలసి ఉందన్నారు. నాడు- నేడు పథకంలో మండలంలోని అనేక పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. ఇంగ్లిషు మీడియాన్ని ప్రవేశ పెట్టటంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.

11,885 మందికి ఇళ్ల స్థలాలు

నియోజకవర్గంలోని పేదల సొంతింటి కల ఇన్నేళ్లకు నెరవేరిందని ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. పెరవలిలోని జగనన్న లే అవుట్‌కు ఎంతో శ్రమించి రహదారి ఏర్పాటు చేశారు. ఇందుకోసం అధికారులతో పాటు వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు కూడా విశేషంగా శ్రమించారు. కొత్తగా ఏర్పాటు చేసిన రహదారి మీదుగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు గురువారం జగనన్న లేఅవుట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన 239 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 11,885 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. పట్టాలు ఇచ్చిన కాలనీలో నీరు, డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్, ఎంపీడీవో రమేష్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, కార్పొరేషన్ డైరెక్టర్లు దొడ్డిగర్ల స్వాతి, పసలపూడి భద్రయ్య, సర్పంచ్ గంగోలు సీతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రాపాక ప్రమీల, పార్టీ నాయకులు పంపన అంజి, నాగిరెడ్డి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ విద్యార్థులకు భోజన సదుపాయం



దొమ్మేరులో విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: దొమ్మేరు సొసైటీ అధ్యక్షుడు ముదునూరి నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా ఆ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం భోజనం సదుపాయం సమకూర్చారు. నాగరాజు పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న హోం మంత్రి తానేటి వనిత విద్యార్థులకు భోజనం వడ్డించారు. సపక్ తక్రా పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్న ఈ పాఠశాల విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

దూబచర్లలో జాతీయ పతాక నృత్య ప్రదర్శన

భారత్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం



భారత్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డును అంబటికి అందజేస్తున్న మెజీషియన్ శ్యామ్ జాదుగర్

నల్లజర్ల: దూబచర్ల గ్రామ పంచాయతీ, సంఘమిత్ర స్కూల్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద గురువారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా 222 మంది విద్యార్థులు జాతీయ పతాక నృత్య ప్రదర్శన చేశారు. ఈ విషయం భారతీయ టాలెంట్ బుక్ రికార్డ్స్‌లో నమోదైంది. ఈ రికార్డును మెజీషియన్, సైకాలజిస్ట్ శ్యామ్ జాదూగర్ చేతుల మీదుగా సంఘమిత్ర స్కూల్ డైరెక్టర్ అంబటి శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడిగడప బాలయ్య, ఉప సర్పంచ్ బాటయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ మస్తాన్,మహమ్మద్ ఇలియాస్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో వైద్య, రక్తదాన శిబిరాలు

కొవ్వూరు: మాజీ మంత్రి కేఎస్ జవహర్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా గురువారం రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని జవహర్ స్వగృహం వద్ద టీడీపీ నాయకుల సమక్షంలో జవహర్ భారీ కేక్ కట్ చేశారు. బొల్లినేని ఆసుపత్రి (కిమ్స్) వైద్యులు పలు రకాల వ్యాధిగ్రస్తులకు సేవలు అందించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే గీతా ముళ్లపూడి దంత వైద్యశాల ఆధ్వర్యంలో దంత వైద్య పరీక్షలు చేశారు. ధన్వంతరీ బ్లడ్ బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, నాయకులు బూరుగుపల్లి వీర్రాఘవులు,వేగి చిన్నాలు, పొట్రు శ్రీనివాస్, కోడూరి ప్రసాద్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29న నల్లజర్లలో మెగా వైద్య శిబిరం

నల్లజర్ల: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఈ నెల 29వ తేదీ ఆదివారం ఏలూరు ఆయుష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారని ఆలయ పాలకమండలి తెలిపింది. గుండె, తలనొప్పి, నరాలు, మెదడు, మూత్రపిండాలు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు సూపర్ స్పెషలిస్టుల ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తారన్నారు.

గౌడీయ మఠంలో విగ్రహాల ప్రతిష్ఠాపన



కొవ్వూరులో శ్రీ రామానంద గౌడీయ మఠంలో ప్రతిష్ఠించిన విగ్రహాలు

కొవ్వూరు: స్థానిక రామానంద గౌడీయ మఠంలో శివైక్యం చేసిన మఠాధిపతులు సిద్ధాంత సరస్వతీ ఠాకూరు ప్రభు, విలాప తీర్థ గోస్వామి, సుధీర దామోధర మహారాజుల విగ్రహాలను గురువారం ప్రతిష్ఠించారు. మఠం లోపల ప్రత్యేకమైన గదిలో ముగ్గురి విగ్రహాలను నెలకొల్పారు. అనంతరం మఠంలో హోమాలు, భగవద్గీత పారాయణ చేశారు. గోపాల, రాధికా సహస్రనామ స్తోత్ర పఠనం చేశారు.మధ్యాహ్నం భోగ హారతి, మహా ప్రసాద వితరణ (అన్నదానం) జరిగాయి. సాయంత్రం మఠం స్వాములు భజన నిర్వహించారు.రాత్రి ఎనిమిది గంటల నుంచి యశోద భరత నాట్యం ప్రదర్శన చేశారు.మఠం నిర్వాహకుడు వామన మహారాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేలివెన్నులో విగ్రహాల ప్రతిష్ఠ

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను గ్రామంలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఉషా, ఛాయా, పద్మిని, సౌంజ్ఞా సమేత సూర్యనారాయణ స్వామి ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠను గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మహాశాంతి హోమాలతో పాటు పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం కొఠారు శ్రీనివాసరావు, వెంకట రామలక్ష్మి దంపతులచే స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

పెరవలి: మండలంలోని వెంకట్రాయపురంలో చేపడుతున్న భక్తాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. జీర్ణావస్థకు చేరుకున్న ఈ గ్రామంలోని భక్తాంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నిడదవోలు నియోజకవర్గ పరిశీలకుడు చీర్ల రాధయ్య, ఎంపీపీ కార్నెర్ల ప్రసాద్, సర్పంచ్ పోలిశెట్టి బాలాజీ, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాయినాథునికి రుద్రాభిషేకం

కొవ్వూరు: స్థానిక గోష్పాద క్షేత్రంలోని సుందర షిర్డీసాయి నాథుని ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సాయినాథునికి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణంలో చింతా రవిబాలకృష్ణ బృందం ఆధ్వర్యంలో సాయంత్రం కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. సాయినాథునికి శుక్రవారం తులసి, బిల్వ పత్రాలతో అర్చన, సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.అనంతరం ఆలయం ప్రాంగణంలో అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు.



